


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 12 జనవరి 2026 పేజీలు 12


## బ్రిటీష్ పాలకులకు ఎదురు నిలిచిన

# రేనాటి వీరుడు వడ్డే ఓబన్న

### ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : వడ్డెరల ముద్దుబిడ్డ, స్వాతంత్ర సమరయోధుడు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 219వ జయంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సిపాయిల తిరుగుబాటుకు ముందు బ్రిటిష్ పాలకుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన తొలి విప్లవ వీరుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేపట్టిన సాయుధ పోరాటానికి సైన్యాధ్యక్షుడి గా కీలక పాత్ర పోషిస్తూ, వడ్డెర్లు, బోయలు, చెంచుల తో కూడిన సుమారు 10 వేల మంది సైన్యాన్ని సమీకరించి బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడారని తెలిపారు. 1807 జనవరి 11న కర్నూలు జిల్లా రేనాటి ప్రాంతంలో వడ్డెర కులంలో జన్మించిన వడ్డే ఓబన్న, దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికారు. ఆయన త్యాగాలు, పోరాట జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం, ఆయన సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



కుత్బుల్లాపూర్, మేజర్ న్యూస్ : జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కారానికి, వారి సంక్షేమాభివృద్ధికి తమ వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు స్పష్టం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీ -- ఎ143) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజులను వారి నివాస కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైనదని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. నూతన కార్యవర్గం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ భేటీలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ యూనియన్ నూతన గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, సహాయ కార్యదర్శులు జుట్టు సాయి, సూర్య చందర్, కార్యనిర్వాహక కార్యదర్శులు పెంటయ్య, సందీప్, కార్యవర్గ సభ్యులు శ్రీరామ రాజు, పి. శివ, నిరుడి శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# హిందూ దేవాలయాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- సఫిల్ గూడ కట్ట మైసమ్మ గుడి ఘటనపై భక్తులు ఆగ్రహం
- బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన
- బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సఫిల్ గూడ మోనీ ట్యాంక్ బండ్ వద్దనున్న కట్టమైసమ్మ దేవాలయంలో శనివారం అర్ధరాత్రి ఓ అగంతకుడు లోపలికి చొరబడి అమ్మవారి విగ్రహం ముందు మల మూత్ర విసర్జన చేయడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితుడని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. విషయం తెలుసుకున్న ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకోవడం తో ఇక్కడ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. హిందూ దేవాలయాల వద్ద పదే పదే జరుగుతున్న దాడులు, ఇలాంటి అపవిత్ర ఘటనపై

మిగతా 2లో

# నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో ముగ్గుల పోటీలు

## ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎల్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్





ఉప్పల్, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో ఆదివారం ముగ్గుల పోటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి పోతదని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎల్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాంస్కృతిక ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి అవసరమని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో మొదటి బహుమతి జోష్నా, రెండో బహుమతి కె. మంజుల, మూడో బహుమతి జి. అండాలు సాధించారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి, సీనియర్ నాయకుడు గంధ మల్ల గోపి చొరవతో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు వెంకట నాయక్, రమేష్, సురేందర్, శ్రీనివాస్ యాదవ్, శేఖర్ గుప్తా, కాందారి వెంకటేష్, సంపత్, పార్వతి తదితర నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సంక్రాంతి సందడి: పార్టీ సందేశాన్ని చేరవేసిన పతంగులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో పార్టీ సందేశాన్ని వినూత్నంగా చేరవేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు కుక్కల వినయ్ ముద్గిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఫతేనగర్ పైప్ లైన్ రోడ్ వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకుల చిత్రాలతో కూడిన ప్రత్యేక పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై చిన్నారులు, యువకులతో కలిసి సంక్రాంతి సంబరాల్లో క్రియాశీలకంగా పాల్గొని వారికి పతంగులు పంపిణీ చేశారు. ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్, నిర్వాహకుడు వినయ్ ముదిరాజ్ చిత్రాలతో ముద్రించిన పతంగులు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంక్రాంతి పండుగ వాతావరణంలో చిన్నారులు, యువత ఉత్సాహంగా పాలుపంచుకుంటూ ఆనందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఇలాంటి ప్రజాక ర్షక కార్యక్రమాల ద్వారా పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేయడమే కాక, కాం గ్రెస్ పార్టీ సందేశాన్ని, ముఖ్య నాయకుల గుర్తింపును ప్రజలలోకి మరింత బల ంగా తీసుకెళ్లేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. పార్టీ సందేశం పతం గుల రూపంలో ఆకాశంలో విహరిస్తూ అందరికీ చేరవేస్తున్నామని అయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, అశోక్, రమేష్, క్యాసరాజు ఇతర కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# భూలక్ష్మి నగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని భూలక్ష్మినగర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటి అధ్యక్షులు ఎం. లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్.కె.వి. కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి ఎం. దేవేంద్ర శాస్త్రి, సంయుక్త కార్యదర్శి వై. మల్లికార్జున రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. పల్లారావు, కోశాధికారి బి. మల్లికార్జునరావు,, అడ్వైజర్స్‌గా వి. శ్రీరాములు, పి. వెంకటేశ్వర్లు, ఎ.కాశీపతి, పి. మాధవరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్‌రెడ్డి, ఆహ్మద్‌బేగ్, పూర్ణచందర్‌రావు, నాగేశ్వర్‌రావు, పద్మాంజన్‌బాబు, సుబ్రహ్మణ్యం, శేఖర్, సత్తయ్య, రాధాక్రిష్ణలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ నూతన కార్యవరాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, నాయకులు దీపావళి శ్రావణ్‌కుమార్, దీపావళి శ్రీకాంత్, పటోళ్ల మాధవరెడ్డిలను నూతన కమిటి సభ్యులు శాలువాలతో సత్కరించి గౌరవించారు. అనంతరం కాలనీ పరిశుభ్రత కోసం కృషి చేస్తున్న పారిశుద్య కార్మికులను శాలువాతో సత్కరించారు.

# మయూరి నగర్ కాలనీ అభివృద్ధి పనులపై కార్పొరేటర్‌ను కలిసిన కాలనీ వాసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మయూరి నగర్ కాలనీ వాసులు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. కాలనీ వాసులు సూచించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో దశలవారిగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి కాలనీలో చక్కటి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామని తెలిపారు. మియాపూర్ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ కోరారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేలా అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీ అధ్యక్షుడు కే. రామరాజు, సంక్షేమ సంఘం సభ్యులు హరికృష్ణ, కిషోర్, ప్రవీణ్ రెడ్డి, రమణ రెడ్డి, నాగరాజు, నరేష్‌తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**మొదటి పేజి తరువాయి :**ఆందోళన వ్యక్తం చేస్తూ ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో నేరేడ్ మెట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకున్నారు.. పెద్ద ఎత్తున పోలీసులు బలగాలు మోహరిం చి భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.సమాచారం అందుకున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, మల్కాజిగిరి, వినాయక్ నగఅబశ్రీశ్రీర్ డివిజన్ ల కార్పోరేటర్ల శ్రవణ్ కుమార్ క్యానం రాజ్య లక్ష్మి, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున ఈ ప్రాంతానికి చేరకుని ఆందోళన వ్యక్తం చేశా రు. హిందు దేవాలయాలకు రక్షణ కరువై పోతుందని, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాంచం దర్ రావు డిమాండ్ చేశారు. హిందూ దేవా లయాలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలుపునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆర్ కె శ్రీనివాస్, జీడి బాలచందర్ గౌడ్, దొమ్మాటి సంతోష్ కుమార్, జై శ్రీరాంకిరణ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నా రు.

# సిసి రోడ్లు ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లోని పలు కాలనీలో నిర్మించిన సిసి రోడ్లను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని ఇన్ఫర్మేషన్ కాలనీలో రూ.65 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, ఇన్ఫర్మేషన్ కాలనీ కార్యవర్గ సభ్యులు ఎం.సుబ్రహ్మణ్యం, ఎం.రమేష్, జి.శోభన్ కుమార్, సిహెచ్.ఫణి కుమార్, పి.రమణా రావు, వి.కృష్ణబాబు, కె.కుమార్, సిహెచ్.సత్యనారాయణ, కే.వెంకటేశ్వర రావు, వి.వెంకటేశ్వర రావు, బి.రామిరెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓ టి.వి. ఛానల్‌లో జిల్లా కలెక్టర్‌పై ప్రసారమైన అసత్య వార్తపై ముక్తకంఠంతో ఖండించిన హైదరాబాద్ జిల్లా ఉద్యోగ సంఘాలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇటీవల మహిళా అయిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గారిని ఉద్దేశించి ఓ ప్రముఖ టి.వి. ఛానల్‌లో ప్రసారమైన వార్త పూర్తిగా అవాస్తవమైనదన,నిరాధారమైనదని,బాధ్యతారహితమైనదిగా జిల్లా రెవెన్యూ శాఖతోపాటు వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. అట్టి వార్త వాస్తవాలకు భిన్నంగా ఉండడమేగాక, ఒక మహిళా ఉన్నతాధికారి ప్రతిష్టను దిగజార్చేవిధంగా,ఆమె వ్యక్తిత్వాన్ని,పరిపాలనా నిబద్ధతను ప్రశ్నించేరీతిలో టి.వి.ఛానల్‌లో ప్రసారం చేయబడిందని వారు ఆరోపించారు. ఇది కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, మొత్తం పరిపాలనా వ్యవస్తకు ,మహిళా అధికారులకు అవమానకరంగా ఉందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నారు. ప్రజలకు నిజమైన సమాచారంను అందించాల్సిన ఓ మీడియా సంస్థ,ఏటువంటి ఆధారాలు లేకుండా,ధృవీకరణ చేయకుండా వార్తను ప్రసారం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్యగా,ఇలాంటి వార్తలవల్ల ప్రజల్లో తప్పుదోవను పట్టించే అభిప్రాయాలు ఏర్పడే ప్రమాదం ఉందని ఉద్యోగ సంఘాలు వాపోయారు. మహిళా జిల్లా కలెక్టర్ తమ విధులను ఎంతో పారదర్శకంగా, చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ జిల్లాకు విశేష సేవలు అందిస్తున్నారని, జిల్లా అధికారులు,ఉద్యోగులు,సంఘాలు అంద రు ఏకగ్రీవంగా తెలియజేస్తున్నాయని, ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం పూర్తిగా అన్యాయమని వారు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్‌పై తప్పుడు వార్తను ప్రసారం చేసిన ఆ టి.వి. ఛానల్ ఈ అంశంపై తక్షణమే స్పందించి, ప్రసారించిన అసత్య వార్తను ఉపసంహరించుకుని,మహిళా జిల్లా కలెక్టర్‌కు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ జిల్లా రెవెన్యూ శాఖతోపాటు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి బాధ్యతరహితమైన వార్తలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలతోపాటు,లేని పక్షంలో ఉద్యోగ సంఘాలు తగిన న్యాయపరమైన,ప్రజాస్వామ్యపరమైన చర్యలు చేపట్టేందుకు వెనుకాడబోవని ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగ సంఘాల నేతలు హెచ్చరించారు.

# భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంప్

**ముఖ్య అతిథులుగా మాజీ కౌన్సిలర్లు నాచారం మురళీ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



భౌరంపేట్ మేజర్ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీహెచ్ఎంసీ 295వ డివిజన్ పరిధిలోని భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంప్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భౌరంపేట్ మాజీ కౌన్సిలర్లు నాచారం మురళీ యాదవ్ , నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు షుగర్ పరీక్షలు, మహిళలకు మామోగ్రఫీ పరీక్షలు, నోరు, గొంతు, దంతాలకు సంబంధించిన ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స పొందేలా ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సమగ్ర వైద్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లయన్స్ క్లబ్ సంకల్పమని తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జీ.వి. రమణ రెడ్డి, వై. వెంకట్ రెడ్డి గారు, యు.వి.కే. రాజు , నాగమల్లేశ్వరరావు , రామిరెడ్డి , కంజర్ల రాజు , జి. గాయత్రి పాల్గొన్నారు. అలాగే కాలనీ నాయకులు కామేశ్వరరావు , విఠల్ , గోపాల్ , బాబీ సహా పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

# ఎల్లమ్మబండ రాజీవ్ గాంధీ నగర్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**
- **మహిళలను అభినందించి విజేతలకు బహుమతులు అందజేత**



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో సీనియర్ నాయకులు శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ముగ్గులను తిలకించి మహిళా సోదరీమణులను అభినందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాల్లో మహిళల భాగస్వామ్యం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, సంక్రాంతి పండుగ విశిష్టతను నేటి తరానికి తెలియజేయడంలో ఈ ముగ్గుల పోటీలు ప్రత్యేకమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు సంక్రాంతి సంబరాలు ముందే వచ్చాయనే భావన కలిగిస్తున్నాయని అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిబింబించే చిత్రపటాలతో, రంగుల సమన్వయంతో రూపొందించిన ముగ్గులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయని పేర్కొంటూ, వాటిని రూపొందించిన మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చూడచక్కని ముగ్గులు వేయడం గొప్ప కళ అని ప్రశంసించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈ ముగ్గుల పోటీలు విజయవంతంగా నిర్వహించిన శశిధర్ ని, మహిళా కమిటీ సభ్యులను పీఏసీ చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 18న ఉత్తరాఖండ్ కౌథిగ్ ఉత్సవం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మేడ్చల్,ఎల్లంపేట వద్ద ఈనెల 18 న ఉత్తరాఖండ్ కౌథిగ్ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని దేవ్ భూమి ఉత్తరాఖండ్ సేవా సంస్థన్, శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ మందిర్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ ట్రస్ట్ చైర్మన్ జయపాల్ సింగ్ నాయాల్ మాట్లాడారు. ఈ ఉత్సవం శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ టెంపుల్ వద్ద మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందు రోజు 16,17 తేదీల్లో ఎల్లంపేట వద్ద గల శ్రీ దక్షిణేశ్వర్ కేదార్నాథ్ టెంపుల్ ప్రాంతంలో వివిధ దేవత విగ్రహాల ప్రాణ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవగ్రహ విగ్రహాలు, శ్రీ కృష్ణ, హనుమాన్, ఆచలేశ్వర్ మహాదేవ్ శివలింగ, శివ పంచాయతన్, నాగ్ – నాగిన్ విగ్రహాలు, వీటితో పాటు రెండు సంత్ నివాస్ సముదాయాలను స్థాపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఉత్తరాఖండ్ వాసులు,తెలుగు ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కౌథిగ్ ఉత్సవం నగరం లో మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి ,కాంగ్రెస్ నేతలు,సన్యాసులు.తదితరులు పెద్దఎత్తున పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవ పోస్టర్,నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ చతుర్వేది, బల్వీర్ సింగ్, దీప్తి రావత్, యోగేష్ అగర్వాల్, బల్వీర్ ప్రసాద్ పెనోలి, లోక్సింగ్ రావత్, రాజేందర్ సింగ్ రావత్, పవన్ కుమార్, మహేశ్వరి భిస్తు, మితిలేష్ పెనోలి తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సతీష్ గౌడ్

**ఓబన్నకు ఘన నివాళులు, అన్నదాన కార్యక్రమం ప్రారంభం**

ఫతేనగర్ మేజర్ న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ ఎల్బీఎస్ నగర్ పరిధిలో ఫతేనగర్ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ, తెలుగు నేల గర్వించదగిన పోరాట యోధుడు వడ్డే ఓబన్న అని అన్నారు. స్నేహానికి, త్యాగానికి అర్థం చెప్పిన రేనాటి వీరుడిగా ఓబన్న చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి సైన్యాధిపతిగా ఉంటూ బ్రిటిష్ సామ్రాజ్యానికి సవాల్ విసిరిన ధీరుడు వడ్డే ఓబన్న అని గుర్తు చేశారు. ఇటువంటి మహనీయుల జీవితాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిదని ఆయన తెలిపారు.



అనంతరం జయంతి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ సతీష్ గౌడ్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షులు సాగర్, కృష్ణ, బెట్టు శీను, గిరి, అంజి రాజు, మధు, దశరథ్, సుబ్బారావు తదితర సంఘ నాయకులు, సభ్యులు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు




హయత్ నగర్, మేజర్ న్యూస్: వనస్థలిపురం నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఇ చాంప్స్ విభాగంలో నిర్వహించిన ఈ వేడుకల్లో దూడూ బసవన్నలు, ముత్యాల ముగ్గులు సాం ప్రదాయ నృత్యాలు రంగ వల్లులు ఆటలలో విద్యార్థులు సందడి చేశారు. సంక్రాంతి పండుగ విశిష్ట లను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి. ఏజీఎం హేమంబర్, ఆర్ ఐ రవి ప్రసాద్. ఆర్?డి మహేశ్వరి. కో–ఆర్డినేటర్ గాయత్రి, పాఠశాల పిన్సిపాల్ కె.భవాని, జైన్ ప్రిన్సిపాల్ సుమురా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: జవహర్ నగర్‌లో రంగవల్లికల పండుగ ముగ్గులు గృహ కళ కాదు ఒక స్త్రీ మనసు డా.హిప్నో పద్మా కమలాకర్, లయన్ జయశ్రీ, ముగ్గులు గృహ కళ కాదు ఒక స్త్రీ మనసు అని డా.హిప్నో పద్మా కమలాకర్, లయన్ జయశ్రీ, కృష్ణ వేణి, లక్ష్మి అన్నారు. జవహర్ నగర్‌లో డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, లయన్స్ క్లబ్ 320A, వనితా భారత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీలో గెలిచిన వారికి జయశ్రీ స్పాన్సర్ చేయగా చీరలు, కంచాలు, రగ్గులు, పాటలు పుస్తకాలను జయశ్రీ, కృష్ణ వేణి, లక్ష్మి , యోగా గురు సరోజిని రామారావు, రమణి, డా.హిప్నో పద్మ కమలాకర్ బహుమతులు అందజేశారు. సంప్రదాయం, సృజనాత్మకత, సామాజిక ఐక్యతను ప్రతిబింబించేలా ముగ్గులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం మహిళల కళా ప్రతిభకు వేదికగా నిలిచిందని చెప్పారు.తెలుగింటి ఆడపడుచుల సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకగా నిలిచేవి ముగ్గులన్నారు. అనేక మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ ముగ్గుల పోటీల ప్రత్యేకత ఏమిటంటే కేవలం అలంకరణకే పరిమితం కాదన్నారు . సంప్రదాయ రంగవల్లికలతో పాటు సామాజిక సందేశాలు, సాంస్కృతిక విలువలు, దేశభక్తి భావాలను ప్రతిబింబించే విధంగా ఉన్నాయని తెలిపారు.జవహర్ నగర్ వాసుల సహకారంతో నిర్వహిస్తున్న ఈ పోటీలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తున్నాయని తెలిపారు. ముగ్గు అనేది కేవలం నేలపై వేసే కళ కాదు. ఇది తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి. నేటి తరం కూడా దీనిని గౌరవిస్తూ ముందుకు తీసుకెళ్తుండటం ఆనందకరం” అని తెలిపారు.జవహర్ నగర్‌లో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చుతూ, సంప్రదాయం సృజనాత్మకతల సంగమానికి గొబ్బెమ్మలు పాటలతో చక్కటి ఉదాహరణగా నిలిచింది.

**IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**
**O.S.No. 5293 OF 2025**
**BETWEEN:**
1. Bashamoni Venkataswamy, S/o. Late Peddiushan.
2. Bashamoni Saikumar, S/o.Bashamoni Venkataswamy.
3. Bashamoni Shirisha, D/o. Bashamoni Venkataswamy
4. Bashamoni Nandini, D/o. Bashamoni Venkataswamy

All are R/o.H.No.2-1-255,Street No.13,New Nallakunta,Hyderabad.
**..Plaintiff**
**AND**
1.The Tahsildar, Amberpet Mandal, Amberpet, Hyderabad.

2. **All Concerned**
**..Defendants No-1-2**
To
**All Concerned (Defendant No.2)**
The general public is hereby informed that the plaintiffs herein have filed the above suit for declaration to declare that the plaintiffs are the only surviving Class-I Legal Heirs of deceased of Late Bashamoni Parvathi @ Parvathamma,Who died on 28-12-2011 and the above suit stands posted to 23.1.2026 at.10.30 am, If any body has got any interest or objection for declaring the plaintiffs as legal heirs of Late Bashamoni Parvathi @ Parvathamma, shall appear before the above Hon'ble Court, either in person or through an advocate, failing which the matter will be decided as per material available on record.
**//BY ORDER OF THE COURT//**
**M.Ramana Goud,**
Advocate
H.No.14-83/33/A,
Sri Sai Nagar Colony,
Balapoor, HYDERABAD

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలను హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని వేడుకలను ఇరు తెలుగు రాష్ట్రాల్లో చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుడని , బ్రిటిష్ వారిని ఎదిరించిన దీశాలి అని కొనియాడారు. వచ్చే ఏడాదికి 220వ జయంతి కానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ ట్యాంక్ బండ్ పై ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు బడ్జెట్ లో కేటాయించాలని కోరారు. వడ్డేరులకు ప్రభుత్వ జీవో ప్రకారం మైనింగ్, రాయి క్వారీ, కాంట్రాక్ట్ లో 20 శాతం వడ్డేరులకు అమలు చేయాలని విన్నవించారు. అనంతరం జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఓబన్న ఆనాడు పేద వర్గాల కొరకు పోరాడిన మహనీ యుడన్నారు. చట్ట సభలలో ప్రవేశించి రాజ్యాధికారం దిశగా రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంచార జాతిగా గుర్తించి స్వయం ఉపాధి కల్పించి కో ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా వడ్డెర బంధు పథకం ఏర్పాటు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, జాతీయ ప్రధాన కార్యదర్శి కుంచాల ఏడుకొండలు, రూపాణి లోకనాథం, గ్రేటర్ అధ్యక్షులు బోదాసు రవి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల భవాని, గ్రేటర్ అధ్యక్షురాలు మక్కల ధన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మహా పాదయాత్ర జీహెచ్ఎంసి గెలుపే లక్ష్యంగా ఆదం సంతోష్ దూకుడు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం, మెట్టుగూడ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో మహా పాదయాత్ర నిర్వహించబడింది. రానున్న జీహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, పార్టీ కేడర్‌లో ఉత్సాహం నింపడం, డివిజన్‌లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే సంకల్పంతో ఈ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయి, గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ పాదయాత్రకు మెట్టుగూడ మాజీ కార్పొరేటర్ స్వర్గీయ అడవయ్య రెండో కుమారుడు రాజేందర్ యాదవ్ హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శిల్పాచారి, రాజేందర్‌యాదవ్,



రవి, మాధవి, రఘుపతి, రేఅరేఖ, తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమా షేక్ స్ఫూర్తితో పనిచేయాలి

- జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్
- మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా షేక్ తస్లీమా బేగం నియామకం



చార్మినార్, మేజర్ న్యూస్: ముస్లిం మహిళలలో రాజకీయ, విద్య, సామాజికి, ఆర్థికపరమైన చైతన్యం కోసం ఫాతిమా షేక్ తరహాలో పనిచేయాలని మహిళా నేతలకు జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ పిలుపునిచ్చారు. జానో జాగో సంఘం మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర అపాధ్యక్షురాలిగా షేక్ తస్లీమా బేగం నియమితులయ్యారు. ఈ మేరకు షేక్ తస్లీమా బేగంకు జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమాని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జానో జాగో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ సాహెబ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సయ్యద్ ముంతాజ్, నాయకులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ఫాతిమా షేక్ స్ఫూర్తితో రాష్ట్రంలోని ముస్లిం మహిళలను రాజకీయ, విద్య, సామాజిక పరంగా చైతన్యం చేస్తామని, అందుకు తమ సంఘం మహిళా విభాగం పనిచేస్తుందని పేర్కొన్నారు. సావిత్రి బాయి పూలే తో కలసి విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలలో ఫాతిమా షేక్ పనిచేసి యావత్ సమాజానికి ఆదర్శంగా నిలిచారని, ఆమె స్ఫూర్తితో జానో జాగో సంఘం మహిళా విభాగం కూడా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ముస్లిం మహిళలలో కూడా రాజకీయ, విద్య, సామాజిక పరమైన చైతన్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. జానో జాగో సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీలూర్ రహమాన్ నోమాని మాట్లాడుతూ ముస్లిం మహిళల సమస్యలపై కూడా తమ సంఘం పనిచేస్తుందని అందుకే ప్రత్యేక మహిళా విభాగం ఏర్పాటు చేశామని ఆయన వెల్లడించారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలపై ప్రత్యేకించి తమ సంఘం మహిళా విభాగం పనిచేస్తుందని ఆయన వెల్లడించారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రచారాలు

## రవిప్రసాద్ గౌడ్ బీజేపీ కార్యవర్గ సభ్యులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేపీ కేంద్ర ప్రభుత్వనిధులతో పలు సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ పథకాలుగా తెలుపుకుంటూ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సమయంలో ఈ విధంగా అనేక పథకాలలో ప్రచార సాధనాలలో తమ నిధులతో ఏర్పాటైనట్లుగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని ఒక మనిషికి కేంద్ర ప్రభుత్వం ద్వారా 5 కిలోలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక కిలో మొత్తంగా 6 కిలోలు బియ్యం సరఫరా చేయబడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భారత ప్రధాని నరేంద్రమోడీ ఫోటోతో ముద్రించిన సంచులను



సరఫరా చేయాలని రవిప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, దత్తు, నర్సింగ్, పద్మారావు, అశోక్, బాబూలాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో సందడి చేసిన నటి శ్రద్ధా దాస్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలో ప్రముఖ నటి శ్రద్ధా దాస్ సందడి చేశారు. ప్రముఖ వస్త్ర సంస్థ గా గుర్తింపు పొందిన జీవా వస్త్ర దుకాణాన్ని, పంజాగుట్ట నెక్స్ట్ గలేరియా మాల్ లో ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని అభిమానులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన అభిమానులతో ఆమె ఉత్సాహపరిచారు. శ్రద్ధా దాస్ స్టైలిష్ వేషధారణలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో భాగంగా కొత్త వస్త్ర సమాహారాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రద్ధా దాస్ మాట్లాడుతూ, నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. ఇక్కడి ప్రేక్షకుల ప్రేమే తనకు బలమని చెప్పారు. సినిమాల పరంగా కొత్త కథలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. మహిళల కోసం రూపొందించిన ఈ కొత్త వస్త్ర సమాహారం అందరికీ నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టి.కే. లక్ష్మణ్ పేరున గ్రామీణ జర్నలిస్టులకు అవార్డులు.. సంస్మరణ సభలో వెల్లడి



సోమాజిగూడ్ / మేజర్ న్యూస్ : తెలుగు మీడియాలో 'గ్రామీణ లక్ష్మణ్ణగా పేరుగాంచిన సీనియర్ జర్నలిస్ట్ టి.కే. లక్ష్మణ్ పేరున గ్రామీణ, మఫిసెల్ డెస్క్ జర్నలిస్టులకు ప్రతి ఏటా అవార్డులు ఇవ్వాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన 'లక్ష్మణ్ సంస్కరణ సభ'లో వెల్లడించారు. పలువురు పూర్వ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు ఆయన సామాన్య గ్రామీణ జర్నలిస్టుల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకుని ఘనంగా నివాళులు అర్పించారు. కె. రామచంద్రమూర్తి మాట్లాడుతూ, మానవీయ కోణంలో వార్తలు రాసి గ్రామీణ వార్తలకు ప్రాణం పోసిన లక్ష్మణ్ తెలుగు పత్రికా రంగంలో చిరస్థాయిగా నిలుస్తారని పేర్కొన్నారు. గ్రామీణ రిపోర్టర్లు, డెస్క్ విలేకరుల సమస్యలకు అండగా నిలిచి, ఎడిటర్లు, యాజమాన్యాలతో నిర్మొహమాటంగా మాట్లాడే వారని గుర్తు చేశారు. సతీష్ చందర్ లక్ష్మణ్ ను తెలుగు మాటకు భూషణం లాంటి వారిగా, సామాన్య ప్రజల వార్తలను జనహృదయాల్లోకి తీసుకెళ్లే యువ జర్నలిస్టుల గురువుగా వర్ణించారు.కె. శ్రీనివాస్ ఆయనను తెలుగు జర్నలిజం చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ మానవీయతతో వార్తలు మలిచే దిట్టగా లక్ష్మణ్ ఉండేవారని ప్రశంసించారు. పాశం యాదగిరి మాట్లాడుతూ అన్యాయాలపై తీవ్రంగా నిరసిస్తూ ఘాటైన బ్యానర్లు పెట్టి పోరాట స్వభావాన్ని చూపేవారని తెలిపారు. కల్లూరి భాస్కర్ మాట్లాడుతూ ఎంతోమంది జర్నలిస్టుల ఆకాంక్షల సాక్షిగా లక్ష్మణ్ దోహదపడ్డారని గుర్తు చేశారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి గ్రామీణ జర్నలిస్టులకు అండగా నిలబడిన ఆయన ఖ్యాతి అందరికీ ఆదర్శమని అన్నారు. సభలో కేంద్ర సమాచార మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, జర్నలిస్టులు వసంత లక్ష్మి, సురేంద్ర రాజు, పిన్న కృష్ణమూర్తి, లక్ష్మణ్ సోదరుడు వేణు, శివాజీ, అమరయ్య, ధోర్భల్ శర్మ, కొండయ్య, కె. సుబ్రహ్మణ్య శాస్త్రి, కె. రామదాసు, రహమాన్ , బోడపాటి శ్రీనివాస్, అత్తలూరి అరుణ, సైదా రెడ్డి, గంధం బంగారు, తరనీ, ఎం. సాగర్ కుమార్, ప్రొఫెసర్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిపి కాశిరెడ్డికి వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్‌నాయుడు శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డిని వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎసిపికి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. పేద, మధ్యతరగతి ప్రజల అవసరాలకు అనుగుణంగా వారి సొంతింటి కళను నెరవేర్చే విధంగా రియల్ ఎస్టేట్ రంగంలో వరుణ్ డెవలపర్స్ వారు చేస్తున్న కార్యక్రమాలు హర్షణీయమని ఈసందర్భంగా ఎసిపి కొనియాడారని సంస్థ ప్రతినిదులు తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రజల నమ్మకాన్ని చూరగొన్న డా. రమేష్ నాయుడు ను ఈ సందర్భంగా ఎసిపి అభినందించారు.

# ప్రజల మధ్యలో ఉన్న వారు ఎవరైనా గెలుపును వరిస్తారు : ఎంపీ ఈటల రాజేందర్



## -కురుమ సర్పంచ్ ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కురుమలు ఐక్యంగా ఉండి రాజకీయాల్లోకి రాణించినప్పుడే అభివృద్ధి సాధ్యమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మేరకు ఆదివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా గెలిచిన కుర్మ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2026-నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షుడు వెంకటేష్, శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ విద్యలు రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ముఖ్యంగా కురుమ సంఘాల ఆధ్వర్యంలో వసతి గృహాలను ఏర్పాటు చేసి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి వారికి విద్యను అందించేటట్లు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీగా గెలవడం కంటే సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులుగా గెలవడమే నిజమైన ప్రతిభా అని అన్నారు. ఏ సంఘాలలోనే యువత ఎంతో ముఖ్యమని వారు ఏ విషయంలోనూ రాజీ పడకుండా వాస్తవికంగా ముందుంటారని అన్నారు. ప్రజల మధ్యలో ఉన్న వారు ఎవరైనా గెలుపును వరిస్తుందని అన్నారు. గెలుపు అనేది మన తప్పుల్ని కప్పిపుచ్చుతే, ఓటమి మన తప్పుల్ని బయట పెడతాయ న్నారు. అయినప్పటికీని అధైర్య పడకుండా గెలుపు కోసం ముందుకు సాగాలన్నారు. చైతన్యం ఉంటే డబ్బు శక్తిని ఓడించవచ్చునని అన్నారు.. ఈ సందర్భంగా ఇంగ్లీష్ అక్షరాలను 40 సెకండ్లలో చదివి గిన్నిస్ బుక్ రికార్డు చోటు సంపాదించుకున్న అందే కిరణ్ కుమార్ ను శాలువాలు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ లు తుల ఉమ, సరిత, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, కురుమ చైతన్య సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు అవార్డు ప్రధానం



హిమాయత్ నగర్, మెజర్ న్యూస్ : స్వామి వివేకానంద సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచ వేదికపై ఎలుగెత్తి చాటారని భారతీయ జనతా పార్టీ మరియు మాజీ శాసన మండలి సభ్యులు ఎన్ .రామచంద్రరావు అన్నారు. శనివారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడపాలని దేశ సమగ్రత, ఐక్యదాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ అవినీతికి, అరాచకాలకు, అక్రమాలకు, సాంఘిక దురాచారాలకు యువత వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జాతీయ పర్యావరణవేత్త ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లయన్. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత రేపటి భారతదేశానికి బలమైన పునాదులని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గత 45 సంవత్సరాలుగా , నేడు రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఎనలేని సేవలందిస్తున్న ఎన్. రామచంద్రరావుకు ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుండి నుండి ఒక్కరికి ఇచ్చే స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 20 26 ను ప్రదానం చేసినట్లు తెలిపారు. కార్యదర్శి ప్రొ. మహమ్మద్ అక్తేర్ అలీ, ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొ. డాక్టర్ రవితేజ చౌహన్, విద్యావేత్తలు, టిఐఎఫ్ కోఆర్డినేటర్ జి వేణుగోపాల్ తదితరులు ఆయనను పూలమాల, శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేసి అభినందించారు.

# ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**▶▶ ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**▶▶ విజేతలకు బహుమతులు అందజేసిన గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో సీనియర్ నాయకులు మారేళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ముగ్గులను తిలకించి మహిళలను అభినందించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాల్లో మహిళల భాగస్వామ్యం అభినందనీయమని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, సంక్రాంతి పండుగ విశిష్టతను నేటి తరానికి తెలియజేయడంలో ఈ ముగ్గుల పోటీలు ఎంతో ప్రాధాన్యత కలవని పేర్కొన్నారు. సంక్రాంతి వాతావరణం ముందే వచ్చినట్లు ఈ ముగ్గులు పల్లె సంస్కృతిని ప్రతిబింబిస్తూ చూపించాయని తెలిపారు.

సంక్రాంతి పర్వదినాన్ని ప్రతిబింబించేలా చిత్రపటాలతో, రంగుల సమన్వయంతో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయని పేర్కొంటూ, వాటిని వేసిన మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చూడచక్కని



ముగ్గులు వేయడం గొప్ప కళ అని ప్రశంసించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహించిన మారేళ్ల శ్రీనివాస్ ని, మహిళా కమిటీ సభ్యులను పీఏసీ చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న దుండిగల్ మున్సిపల్ తొలి చైర్‌పర్సన్ కృష్ణవేణి కృష్ణ

**మల్లంపేట్ మాదాస్ రాంచందర్ కాలనీలో ఘనంగా సంబరాలు**



దుండిగల్ మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని 295వ డివిజన్ మల్లంపేట్ మాదాస్ రాంచందర్ కాలనీలో కాలనీ సభ్యులు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో దుండిగల్ పురపాలక తొలి చైర్ పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ముగ్గులను తిలకించారు. ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను ఆమె అభినందించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మహిళల సృజనాత్మకతకు ముగ్గులు ప్రతీక అని పేర్కొంటూ, సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే వేదికలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్ , బీఆర్ఎస్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ షామీర్‌పేట రంగయ్య పాల్గొన్నారు. అలాగే కాలనీ సభ్యులు ఉమా, కరుణ, చంద్రకళ, సుజానా, లక్ష్మి, కోటీశ్వరి, మాధవి, రేవతి, బిందు, మహాలక్ష్మి, మమత, దుర్గ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జూబ్లీహిల్స్ సేవదాల్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు - విజేతలకు బహుమతుల ప్రధానం




జూబ్లీహిల్స్. మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ సేవదాల్ ప్రెసిడెంట్ దయం శేఖర్ ఆధ్వర్యంలో షేక్ పేట లోని సక్కుబాయి మెమోరియల్ స్కూల్ ప్రాంగణంలో మహిళలకు ఘనంగా రంగవెల్లి (ముగ్గుల) పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పోటీల్లో సుమారు 500 మంది మహిళలు మరియు విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని, రంగురంగుల ముగ్గులతో పాఠశాల ప్రాంగణాన్ని ముస్తాబు చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫిలిం నగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ పల్లవి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జయ రెడ్డి విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. వీరితో పాటు ప్రిన్సిపాల్ శ్రేష్ఠ దాస్, డివిజన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు: ప్రథమ బహుమతి: సరళ ? కావేరి, ద్వితీయ బహుమతి: ప్రశాంతి ? భవ్య, తృతీయ బహుమతి: త్రిషత ? సౌందర్య. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, శ్రీశైలం, అర్జున్ రావు, అన్వేష్, జ్యోతి, ప్రీతి, పెంటయ్య, సంతోష్, సోనీ యాదవ్, సారా వెంకటేష్, శైనస్, స్వరూప, జంగయ్య, దయానంద్, శ్రీ లక్ష్మి, సతీష్ యాదవ్, లడ్డు యాదవ్ (సాయినాథ్) తదితరులు పాల్గొన్నారు.

## మాధవ నగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు



**విజేతలకు బహుమతుల ప్రధానం**

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన 65 మంది మహిళలు పాల్గొని తమ కళాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సంప్రదాయంతో పాటు ఆధునికతను మేళవించిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు శ్రీలత జ్యువెలరీస్ ప్రొప్రైటర్ కడారి రాజేష్ యాదవ్ బహుమతులు ప్రదానం చేశారు. మాధవి మొదటి బహుమతి, భవాని రెండవ బహుమతి, లావణ్య మూడవ బహుమతి సాధించారు.

ఈ కార్యక్రమంలో మద్ది సురేఖ, జంగారెడ్డి అనిత, రజితారావు, జ్యోతి, అనిత, కడారి శ్రీలత, అమల, ఏమ్మా భాష, కాలనీ కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉయ్యాల యాదయ్య, విజయసేనారెడ్డి, ముత్యాలు, ఎన్. వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో సంక్రాంతి సంబరాలు మరింత ఉత్సాహంగా కొనసాగాయి.

## భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్, బీపీ, షుగర్ పరీక్షలు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్: భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్, మెడికవర్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో స్త్రీలు, పురుషులకు క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా క్లవ్ డెంటల్ ఆస్పత్రి వైద్యులు నోరు, గొంతు సంబంధిత పరీక్షలతో పాటు దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందజేశారు. ఈ శిబిరం ద్వారా స్థానిక ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు లయన్ జీవీ రమణ రెడ్డి , వెంకట రెడ్డి యక్కంటి , రాజు , నాగమల్లేశ్వరరావు , వైఎస్ చెంచు రామిరెడ్డి , కంజర్ల రాజు , జి. గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# కాటేపోగు బాల సుబ్బమ్మకు పలు ప్రతిష్ఠాత్మక అవార్డులు

## రవీంద్ర భారతి వేదికగా ఘన సన్మానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్:సమాజ సేవలో విశేష కృషి చేసిన కాటేపోగు బాల సుబ్బమ్మకు ఉత్తమ మహిళా అవార్డు, దళిత రత్న అవార్డు, నంది అవార్డు, పద్మ విభూషణ్ అవార్డు లతో పాటు మహిళా లెజెండ్ అవార్డు ను ఘనంగా ప్రదానం చేశారు. 2026వ సంవత్సర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై అవార్డు గ్రహీత కాటేపోగు బాల సుబ్బమ్మను ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటేపోగు బాల సుబ్బమ్మ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులను ప్రదానం చేసిన జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజ హితార్థం తన సేవలను మరింత కొనసాగించేందుకు ఈ గౌరవం తనకు ప్రేరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం రవీంద్ర భారతి వేదికగా సాంస్కృతిక, సామాజిక విలువలకు అద్దం పడేలా ఘనంగా నిర్వహించబడింది.

# ధాన్యలక్ష్మికి స్వాగతం పలికేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు

## జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం అందుకే, ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయని ,జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబారాల్లో బాగంగా ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్ పరిధిలోని, విద్యుత్ నగర్ కాలనీ, చైతన్యపురి డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, నిర్వహించిన సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, ముచ్చట గొలుపు గొబ్బెమ్మలు,పతంగుల రెపరెపలతో సంక్రాంతి సందడి మొదలైంది. చిన్నారులు ఎంతో ఉత్సహంగా పంతగులు ఎగురవేస్తూ సంబరాలు జరుపుకున్నారు. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు ముగ్గుల్లో



గొబ్బెమ్మలను పెట్టి పూలతో అలంకరించి పాటలు పాడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ నారాయణ గౌడ్,శోభ రాణి, ప్రసాద్, రంగేశ్వరి, నాగలక్ష్మి, జయశ్రీ, కాలనీ మహిళా నాయకులు అర్చన, కవిత, స్వాతి,అనురాధ, సయిదా,సనుత, మహిళలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ముద్దంగుల బాలరాజు ఆధ్వర్యంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముద్దంగుల బాలరాజు ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఆదివారం రంగారెడ్డి జిల్లా కొత్తగూడెం చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాల జెఏసి అధ్యక్షులు బి. అనంతయ్య పాల్గొని వడ్డే ఓబన్న పేరు నేషనల్ అకాడమీకి ఓబన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముద్దంగుల బాలరాజు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జయంతిని ప్రతి ఒక్కరు జరుపుకునే విధంగా హైదరాబాద్ నగరంలోని ట్యాంక్ బండ్‌పై ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో ఓబన్న విగ్రహాన్ని ప్రతిష్టించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవన నిర్మాణ కార్మిక సేవా సంఘం విధ్యార్ధి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలు ఓబన్న స్ఫూర్తితో ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని, వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఇబ్రాహింపట్నం నియోజకవర్గం అధ్యక్షులు దండగుల రాజు, అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షులు గుండె రంగయ్య, చౌటుప్పల్ మండల అధ్యక్షులు బొజ్జ స్వామి, కార్మిక, విధ్యార్ధి నాయకులు పాల్గొన్నారు.

# ఇంద్ర ధనుస్సును తలపించేలా సంక్రాంతి ముగ్గుల పోటీలు

## జాగృతి అభ్యుదయ సంఘం రంగవల్లుల పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న కాలనీల మహిళలు

వనస్థలిపుర ం,మేజర్‌న్యూస్ఃసంక్రాంతి సంబరాల్లో భాగంగా సైన్స్‌తో ముడిపడి ఉన్న మన సంస్కృతి సాంప్రదాయాలు కొనసాగించాలనే ఆలోచనతో జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో సాహెబ్‌నగర్ డివిజన్ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ సాయి మందిరం వేదికగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. సంక్రాంతితో పాటు దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ నినాదాలతో నిన్న శనివారం సాయంత్రం జరిగిన ఈ పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు పంచాగ్నుల జయశ్రీ, జీని శ్రీ లత, గాయత్రి లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఈ పోటీల్లో మొదటి బహుమతి 3 వేల రూపాయల నగదు ను శ్రావ్య, రెండవ బహుమతి 2 వేల రూపాయలను పార్వతి, మూడవ బహుమతి వేయి రూపాయలను సహస్రలు గెల్చుకోగా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక, ప్రత్యేక బహమతులు అందజేశారు. మొదటి బహుమతి ని కాలనీ పెద్దలు దుబాయ్ రాజు, మూడవ బహుమతిని ఎస్‌కెఎన్ కళాక్షేత్రం వారు స్పాన్సర్ చేయగా 2వ బహమతిని, 60 మందికి ప్రోత్సాహక బహుమతులను మొదటి ముద్ద యాజమాన్యం వారు స్పాన్సర్ చేశారు. సాంక్రాంతి వస్తుందంటే మహిళలందరికి అదో రకమైన ఉత్సాహం, ధనుర్మాసం మొదలవగానే మహిళలంతా ఎముకలు కొరికే చలిని కూడా లెక్క చేయకుండా తెల్లవారుఝామున ఆవు పేడతో ఇళ్లముందు కళ్లాపు చల్లి రాతి ముగ్గు, బియ్యపు పిండి తో రంగు రంగుల ముగ్గులు వేసి ఆవుపేడతో గొబ్బెమ్మలు చేసి, రేగిపండ్లు, గరికను ఉంచి ఆట పాటలతో సందడి చేయడం కనిపిస్తుంది. హరిదాసు సంకీర్తనలతో , డూ డూ బసవన్న విన్యాసాలతో పండుగ మూడు రోజులను ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. హిందూ సోదరులు, మకర సంక్రమణం జరిగ రోజు సంక్రాంతి అని క్రాంతి అనగా వెలుగు అని, ఇప్పటి దాకా రోజులో



అధిక సమయం చీకటి ఉంటుందని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించ సంక్రాంతి నుండి పగటి పూట వెలుతురు సమయం పెరుగుతూ ఉంటుందని, గరిక సూర్యుని నుండి వచ్చే హానికారక యు వి కిరణాలను అదుపు చేస్తుందని, రేగిపండ్లు, రేటి చెట్లు మనలో వ్యాధి నిరోదక వక్తిని పెంచుతుందని, ఆవు పేడ రేడియేషన్ నుండి,యాంటి బ్యాక్టీరియల్ గా పని చే స్తుందని, బియ్యం పిండి చీమలకు ఆహారం అని, నువ్వులతో చేసిన అరిసెలు తింటే శరీరంలో వేడి, వాము వేసి చేసిన సకినాలు తినడం వలన అరుగుదల శక్తి పెరుగుతుందని, ఇలాంటి పండుగల వెనుక ఉన్న ఉద్దేశ్యం అంతా సైన్సే అని వాటిని యధావిధిగా కొనసాగించడం మానవాళి జీవరాశి మనుగడకు అవసరం అని వక్తలు అభిప్రాయపడ్డారు. భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు నిపుణులు పెంటపాటి కృష్ణాదిశేషు, సిహెచ్‌విఆర్‌కె మూర్తి, పోటీల సమన్వయ కర్తలు గాయత్రి, హేమలత, శ్రీదేవిలతో పాటు సాయ మందిరం కమిటి ప్రతినిధి సరస్వతి, సాహెబ్‌నగర్ డివిజన్ పలు కాలనీల ప్రతినిధులు గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ ప్రముఖులు మనోజ్, దయాకర్ ముదిరాజ్, మధుసూదన్‌రెడ్డి, రమేష్, మూర్తి, శరత్ నల్లమర్ల, ఆంజనేయులు, శ్యామ్‌గౌడ్, నరసింహ, మల్లయ్య, గోపాల్ దాస్ రాము, శ్రీ రాములుగౌడ్, ఓబులేష్ యాదవ్, దుర్గాప్రసాద్, వెంకటనారాయణ, రఘు, వెంకటలక్ష్మి, కవితాగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వర రాగ ప్రవంతి...!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃతెలంగాణ ప్రభుత్వము,భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'శ్రీకృష్ణ స్వరరాగ ప్రవంతి' సంస్థ 'ఓ నుండు చందమామ'శీర్షికన సినీసంగీత విభావరి నిర్వహించింది. పద్మవిభూషణ్ డా.కేజే ఏసుదాసు 86వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వేడుక జరిగింది. ప్రముఖ గాయకుడు వైఎస్‌రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డా.వంశీరామరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఎన్.లలిత, మధురవాణి,స్వరకళ్యాణి మొత్తం సుమారు 26 మంది పాటలను ఆలపించారు.

## బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగోలి ముగ్గుల పోటీలు




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఓల్డ్ సిఐడి క్వార్టర్స్ లో గల బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి. విజయ రెడ్డి విచ్చేసి ముగ్గులను తిలకించి విజేతలకు బహుమతులను అందజేసి వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బ్రైట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపీనాథ్, జనరల్ సెక్రెటరీ గోపాల్, ట్రెజరర్ ప్రసాద్ తో పాటు కాలనీవాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ టీం విస్తరణ



నిజాంపేట్, మేజర్ న్యూస్: బాచుపల్లి డివిజన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ టీం విస్తరించడం జరిగింది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గారి చేతుల మీదుగా బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు , గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అపాయింట్మెంట్ లెటర్స్ అందించడం జరిగిందిగ్రేటర్ హైదరాబాద్ యూత్ మీడియా కమిటీ చైర్మన్ గా శ్రీ లిలక్ష్మణ్ గుప్తాలి గారిని నియమించడం జరిగింది. బాచుపల్లి మీడియా కమిటీ చైర్మన్ గా కిరణ్, మహిళా విభాగ్ ఉపాధ్యక్షురాలుగా సంధ్య, జాయింట్ సెక్రటరీగా సుష్మ, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా స్వాతి, కల్చరల్ కమిటీ చైర్మన్ గా కృష్ణవేణి లను నియమించడం జరిగింది.ప్రగతి నగర్ ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడరేషన్ అధ్యక్షులుగా అజయ్ కుమార్ నియమించడం జరిగింది.



మాజీ సీఎల్పీ నాయకులు కీ.శే.పి జనార్దన్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని జి.హెచ్.ఎం.సి ప్లేగ్రౌండ్ (శాఖ గ్రౌండ్) లో పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేదీ 12,13 జనవరి 2026 రోజులలో జరిగే డే అండ్ నైట్ క్రికెట్ మ్యాచ్లలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, పి విజయ రెడ్డి పిజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ తో కలిసి క్రీడాకారుల జెర్సీలతో పాటు, కప్పులను ఆవిష్కరించారు. **జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**

# వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



### విజేతలకు నగదు బహుమతులు

### అందజేసిన మాధవి, కాంతారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ డివిజన్ వినోద్ కుమార్ గౌడ్, మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి సరస్వతి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ఫేస్3 బతుకమ్మ కుంట పార్క్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా భాజపా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొల్లి మాధవి, గౌరవ అతిథిగా నిజామాబాద్ జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరయ్యారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను ప్రోత్సహించేందుకు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా రూ.3,000, రెండవ బహుమతిగా రూ.2,000, మూడవ బహుమతిగా రూ.1,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా కొల్లి మాధవి మాట్లాడుతూ, మన పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళల సృజనాత్మకతకు ముగ్గులు ఓ నిదర్శనమని పేర్కొంటూ, ఆకాశంలోని చుక్కలను భూమిపైకి దింపినట్లుగా ముత్యాల ముగ్గులు, రంగుల సమన్వయం మహిళల ప్రతిభను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రతి ఏటా ఇలాంటి సాంస్కృతిక



కార్యక్రమాలను నిర్వహిస్తున్న డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ని, మహిళా మోర్చా నాయకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాధవరం కాంతారావు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. కష్టపడే రైతులను, వారికి తోడ్పడే పశువులను గౌరవించే గొప్ప సంప్రదాయం తెలుగు వారిదేనని గుర్తు చేశారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ పండుగను ప్రజలతో కలిసి ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొంటూ, తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, యువ మోర్చా నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీలు డివిజన్‌లో పండుగ వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# నగరంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశం

### ఆశయాల రాజకీయ నిర్మాణంపై విస్తృత చర్చ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన వృత్తిపర నిపుణులు పాల్గొని ఆశయాల రాజకీయ నిర్మాణం అంశంపై లోతైన చర్చలు జరిపారు. ప్రతి పౌరుడికి గౌరవం, అవకాశాలు, ఆశ అందే విధంగా ప్రజా విధానాలను రూపొందించాల్సిన అవసరాన్ని నేతలు ప్రస్తావించారు.సమావేశానికి సంస్థ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి అధ్యక్షత వహించారు. హక్కుల ఆధారిత, సమగ్రతతో కూడిన ప్రజా విధానాల బలోపేతం, భవిష్యత్ దృష్టితో విధాన రూపకల్పనపై చర్చలు జరిగాయి. రెండు వేల ఇరవై ఐదు సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల సమీక్ష అనంతరం, రెండు వేల ఇరవై ఆరు కార్యాచరణ ప్రణాళికలు, ప్రాధాన్యతలను ఖరారు చేశారు. రాజకీయ, విధాన పరమైన రంగాల్లో వృత్తిపర నైపుణ్యాల సమర్థ వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.ఆర్థిక, రాజస్వ విధానాలు, ప్రజారోగ్యం, విద్యా పరిశోధనలు, డిజిటల్ పాలన, సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు, వ్యవసాయం, పట్టణ ప్రణాళిక, చట్టపర సేవలు, క్రీడలు, పౌర సమాజ భాగస్వామ్యం, సామాజిక సమగ్రత, ఆర్థిక బాధ్యత, గిగ్ కార్మిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ, కళలుసంస్కృతి వంటి అంశాలపై విభాగాల వారీగా చర్చలు జరిగాయి.కీలక ప్రసంగంలో ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ, సంక్షేమానికి పరిమితం కాకుండా ప్రజల ఆశయాలు నెరవేరే రాజకీయాల అవసరాన్ని వివరించారు. సంస్థలు ప్రజలను శక్తివంతం చేయాలి, మార్కెట్లు న్యాయంగా ఉండాలి, పని గౌరవప్రదంగా ఉండాలి, వృద్ధి సమగ్రంగా జరగాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆదిత్య రెడ్డి గిల్లెల్లా మాట్లాడుతూ, నిజాయితీ, ఆధారాలతో కూడిన విధాన రూపకల్పనలో వృత్తిపర నిపుణుల పాత్ర కీలకమని అన్నారు. ప్రజాకేంద్రిత రాజకీయాలకు వృత్తిపర ప్రతిభను అనుసంధానించడమే లక్ష్యమని తెలిపారు.

ముఖ్య అతిథిగా తెలంగాణ మంత్రివర్గ సభ్యుడు మొహమ్మద్ అజారుద్దీన్ హాజరై, నాయకత్వం, పాలన, సమగ్ర అభివృద్ధిపై అభిప్రాయాలు వెల్లడించారు. ప్రశ్నోత్తర కార్యక్రమంలో నిపుణులతో చర్చించారు.ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఖాలిద్, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దీపక్ జాన్ పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. కేరళలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన సభ్యులు తమ అనుభవాలను వెల్లడించారు.వృత్తిపర జ్ఞానం ఆధారంగా ప్రజాస్వామ్యబద్ధమైన, సమానత్వంతో కూడిన రాజకీయాలను నిర్మించేందుకు సంస్థ కట్టుబడి ఉందని జాతీయ కార్యవర్గం స్పష్టం చేసింది.

# ఆదర్శ్ నగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు

### మహిళల సృజనాత్మకతకు వేదికగా ఆదర్శ్ పార్క్



దుండిగల్ మేజర్ న్యూస్ : ఆదర్శ్ నగర్ మహిళా మండలి ఆధ్వర్యంలో ఆదర్శ్ నగర్‌లోని ఆదర్శ్ పార్క్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కాలనీలో పండుగ వాతావరణాన్ని సృష్టించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమానికి ఆదర్శ్ నగర్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు శంకరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.



ఈ సందర్భంగా ఆదర్శ్ నగర్ మహిళా మండలి సభ్యులు బి. దుర్గాభవాని, ఎం. చంద్ర లీల, కె. లక్ష్మి, ఈ. బాలమణి, ఏ. స్నేహ, శ్రీమతి భాగ్యలక్ష్మి, కనక లక్ష్మి గార్లు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. అలాగే సొసైటీ డైరెక్టర్ ఎం. దుర్గా, ఎన్. చంద్రశేఖర్, నాగభూషణం, ఎన్. రవికుమార్, నాంచారమ్మ గార్లు పాల్గొన్నారు. ఆదర్శ్ నగర్ వెల్ఫేర్ సభ్యులు కోటేశ్వరావు, శివలాల్, నారాయణ గౌడ్, జై శ్రీనివాసరావు, సురేందర్ సింగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళలను ప్రోత్సహించారు. స్థానిక మహిళలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల సాంప్రదాయ కళలకు వేదికగా నిలిచిన ఈ ముగ్గుల పోటీలు అందరి ప్రశంసలు పొందాయి.

# వడ్డేపల్లి ఎన్‌క్లేవ్‌లో ఉచిత వైద్య శిబిరం




కూకట్ పల్లి మేజర్ న్యూస్: వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్‌లో ఆర్.ఎన్.సి హాస్పిటల్ సౌజన్యంతో తేళ్ల హరికృష్ణ, దాసరి రాహుల్ ప్రదీప్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.ఎన్.సి హాస్పిటల్ డాక్టర్ రమేష్ ముఖ్య సహకారం అందించారు.

ఈ వైద్య శిబిరంలో వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ కార్యదర్శి డాక్టర్ సంతోష్ కుమార్, పీఎస్ఆర్కే భగవాన్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో స్థానికులకు బీపీ, షుగర్, థైరాయిడ్, జీఆర్‌బీఎస్, సీబీపీ, ఈసీజీ పరీక్షలతో పాటు వైద్యుల సలహాలు, ఉచిత మందులు అందజేశారు. ఈ సందర్భంగా తేళ్ల హరికృష్ణ మాట్లాడుతూ నేటి రోజుల్లో మారుతున్న జీవనశైలి కారణంగా ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సామాజిక బాధ్యతగా గత ఆరు నెలలుగా హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో బ్లడ్ డొనేషన్ క్యాంపులు, హెల్త్ టెస్టింగ్ క్యాంపులు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది తమ మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదవ వైద్య శిబిరమని పేర్కొన్నారు.ఈ శిబిరంలో సుమారు 80 మందికి పైగా కాలనీవాసులు పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆర్.ఎన్.సి హాస్పిటల్ వైద్యులు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిబ్రవరి 21న 5వ మాక్ ట్రైబ్యునల్ పోటీలు

### - తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిఎ చంద్రశేఖర్ వేముల



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :2026 ఫిబ్రవరి 21న 5వ మాక్ ట్రైబ్యునల్ పోటీలను నిర్వహిస్తున్నామని తెలంగాణ ? ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిఎ చంద్రశేఖర్ వేముల వెల్లడించారు. హైదరాబాద్, బషీర్ బాగ్ లో ఆదివారం ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్, హైదరాబాద్ జోన్ ఉపాధ్యక్షులు విజయ పాల్ రావు, ఐటీఏటీ హైదరాబాద్ బెంచ్ సభ్యులు జి. మంజునాథ, మధుసూదన్ సవాడియా, రవి సూద్‌లను 5వ మాక్ ట్రైబ్యునల్ పోటీలను ప్రారంభించాలని సిఎ చంద్రశేఖర్ వేముల తోపాటు కార్యదర్శి సిఎ ఆశిష్ జోషి, ఉపాధ్యక్షులు నారాయణ రావు, సీనియర్ సలహాదారులు రామ్‌దేవ్ భూతడా, సిఎ అమృత్ కుమార్ కోట, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఎ చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ 21, ఫిబ్రవరి 2026న హైదరాబాద్, బిర్లా ప్లానిటోరియం, భాస్కర ఆడిటోరియంలో 5వ మాక్ ట్రైబ్యునల్ పోటీలు జరగనున్నాయని తెలిపారు. 1970లో స్థాపించబడిన తెలంగాణ ? ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ రెండు తెలుగు రాష్ట్రాలలో పన్ను నిపుణుల వృత్తిపరమైన అభివృద్ధి, జ్ఞాన భాగస్వామ్యం మరియు సామర్థ్య నిర్మాణంలో చురుకుగా పనిచేస్తుందని అన్నారు. యువ పన్ను నిపుణులు మరియు విద్యార్థులలో విద్యా నైపుణ్యం మరియు ఆచరణాత్మక అభ్యాసాన్ని ప్రోత్సహించడనికి ఈ మూట్ ట్రిబ్యునల్ పోటీలను నిర్వహిస్తున్నామని, లక్ష్యాలు, నిర్మాణం, న్యాయవాద నైపుణ్యాలను బలోపేతం చేయడంలో మరియు అప్పీలేట్ ప్రొసీడింగ్‌లను అర్థం చేసుకోవడం కోసం ఈ పోటీలలో పాల్గొనడం ద్వారా యువ న్యాయవాదులకు, విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని సిఎ చంద్రశేఖర్ వేముల చెప్పారు

# సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనది

## బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగకు ఎంతో విశిష్టత ఉందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలో చిన్న పిల్లలకు గాలిపటాలను పంపిణీ చేశారు. పిల్లలు ఎంతో ఆనందంతో గాలిపటాలు ఎగరవేస్తూ పండుగను సంబరంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను గుర్తు చేస్తుందని, సమాజంలో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు మాధవి, సిటీ వైస్ ప్రెసిడెంట్ పందిల్ల ప్రసాద్,శ్రీనివాస్ ముదిరాజ్,వాణి,నరహరి, నవీన్,వేణుగోపాల్ గౌడ్, శ్రీనివాస్కేశబోయిన కవిత,సరిత,శంకర్ యాదవ్, అర్జున్,అర్జున్ సింగ్, తులారాం తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత హైదరాబాద్‌కు నేషనల్ యూత్ డే సందర్భంగా కోకాపేట్‌లో 5కే రన్





మాదాపూర్ మేజర్ న్యూస్ : డ్రగ్స్ రహిత హైదరాబాద్ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని నేషనల్ యూత్ డే సందర్భంగా ద క్వాంటం స్కూల్ ఆ ఎక్సలెన్సీ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో కోకాపేట్ క్యాంపస్ వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరై రన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ సమస్య ప్రస్తుతం హైదరాబాద్‌కే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని వ్యాప్తి చెందుతున్న ఈ మత్తు పదార్థాలు సమాజానికి పెను సవాలుగా మారాయని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు, సమాజం, దేశం నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ఉదయాన్నే పెద్ద సంఖ్యలో హాజరై 5 కే రన్‌లో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులను ఎంపీలు అభినందించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అవగాహన కల్పించడంతో పాటు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా యువతను ప్రోత్సహించాలని వారు పిలుపునిచ్చారు.

# మహాత్మాగాంధీపై బీజేపీకి కక్ష : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : బాపూజీ మహాత్మాగాంధీపై బీజేపీనేతలకు ఇంత కక్ష అని పథకాల నుండి మహాత్మాగాంధీ పేరు తొలగించడము అంటే దేశ మనసులోంచి గాంధీ సిద్ధాంతాలను చెరపేసే ప్రయత్నమని ఏఐసీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంజీవరెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026 ఏప్రిల్ నుండి కేంద్రం ప్రకటన చేసే ప్రయత్నంలో వుందని మహాత్ముని పేరు తీసివేయడమే కాకుండా ఆ పథకాన్ని ఎత్తివేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందన్నారు. బ్రిటిష్ పాలకులు బీజేపీ నేతలు తప్ప ఎవరు మహాత్మా గాంధీజీని ద్వేషించరని ప్రతి ఒక్కరు గాంధీజీని కీర్తిస్తారని అన్నారు. కోట్లాది కార్మికులకు ఆర్థిక భరోసానిచ్చే ఈ పథకానికి బీజేపీ బలహీన పరిచే కుట్ర అని పేరు మార్పును ఉపసంహరించుకోని పక్షంలో కాంగ్రెస్ శ్రేణులు అందరము ఉద్యమం తీవ్రతరం చేస్తామని డాక్టర్ రవిశేఖర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణ కుమార్, సంపత్ కుమార్, సుధీర్, నాగరరాజు, భగత్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలోకి భారీ చేరికలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: జనసేన పార్టీలో ఆదివారం పలువురు పెద్ద సంఖ్యలో చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని జన సేన పార్టీ కార్యక్రమంలో మీడియా సమావేశంలో ఆ పార్టీ తెలంగాణ నాయకురాలు ఎల్బీనగర్ ఇంచార్జ్ సాయి శిరీష మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జిహెచ్ఎంసి ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని వివిధ డివిజన్లకు చెందిన నాయకులు జనసేన పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరారని తెలిపారు.

## సీసీ రోడ్లు ప్రారంభించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్‌లోని షిరిడి నగర్‌లో దాదాపు 55 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సీసీ రోడ్లను ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు సంఘీ అశోక్, జంజ్య నాయక్, కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు నర్సిములు ఉపేందర్ రెడ్డి, పారంద నర్సింగ్ రావు, విక్రమ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు స్టడీ కిట్ల పంపిణీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కష్టపడి చదివి “నేను ఏదైనా సాధించగలను” అన్న ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ముందడుగు వేయాలని రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో శనివారం పేద విద్యార్థులకు ఉచిత స్టడీ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీ కార్పొరేటర్, బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు టి.శైలజ గోపాల్ మరియు రేస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు

## మానసిక ఉల్లాసానికి సంగీతం దోహదం

### త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : మానసిక ఉల్లాసానికి సంగీతం దోహదపడుతుందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. నాదప్రభ సంస్థ ఆధ్వర్యంలో మరపురాని మధుర గీతాలు సంగీత విభావరి రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిలుగా ఇంద్రసేనారెడ్డి పాల్గొని ప్రముఖ గాయకులు డివి మోహన కృష్ణ , ఇండియన్ ఐడల్ ఫేమ్ భాగవతుల శిరీష, డా. స్వర్ణ మంగళంపల్లి , సాయి చరణ్ భాస్కరునితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగీతం మానసిక ప్రశాంతత చేకూరుస్తుందన్నారు. అలనాటి సినీ గీతాలలో నిండుగా సాహిత్యం ఉండేదని తెలిపారు. అలనాటి గీతాలు మరుపురాని ఆణిముత్యాలని పేర్కొన్నారు . సభకు ముందు గాయని గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకధ్యక్షుడు రిటైర్డ్ ఐఏఎస్ జె. రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ జి. సుధీర్, వైస్ ప్రెసిడెంట్: డా. జె. పద్మజ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# రాజ్యాధికారం వైపు యాదవులు అడుగులు వేయాలి

## బిపి మండల్ ఆశయాలను సాధించాలి

## యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయాదవులు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని యాదవ జెఎసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ హబ్సిగూడ లోని ఏఎన్ఆర్ గార్డెన్స్‌లో యాదవ విజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమా నికి అజయ్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిపి మండల్ ఆశయ సాదన కోసం యాదవులు కృషి చేయాలన్నారు. బిపి మండల్ ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి బిసి రాజ్యాధికారం కోసం ముందుకు సాగాలన్నారు. యాదవ విజన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ జెఎసి వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్‌యాదవ్, యాదవ జెఎసి ఉపాధ్యక్షుడు అల్లాడి శరత్‌కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి భీనవేని మల్లేష్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు గంగుల మదు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజియాదవ్, మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, పులువురు యాదవ జెఎసి నాయకులు పాల్గొన్నారు.

# మతం పేరుతో వైశమ్యాలు సృష్టించే వారిని సమాజం దరం పెట్టాలి : మధు యాష్కి గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమతం పేరుతో రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే వారు హిందువులైనా, ముస్లింలైనా సమాజం నుంచి దూరం పెట్టాలని టి. పిసిపి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాసపురం కాలనీలో ఏర్పాటు చేసిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మదు యాష్కి గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై తాను పుట్టి పెరిగిన హయత్‌నగర్‌లో హిందూ, ముస్లింలు అంతా కలిసి మెలిసి ఉండేవాళ్లమన్నారు. అన్న, తమ్ముడు, మామ అనే వరుసలతో పిలుచుకొని ఆప్యాయంగా మెలిగ వారమన్నారు. కానీ కొన్నిచోట్ల కొంతమంది స్వార్ధ బుద్దితో మతం పేరుతో రెచ్చగొట్టేలా అల్లర్లు సృష్టిస్తుంటారని అలాంటి వారిని బహిష్కరించాలని పేర్కొన్నారు. వనస్థలిపురంలో మైనార్టీ సోదరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీనివాసపురం కాలనీలో మసీదు నిర్మాణం సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఏర్పడగా మధు యాష్కి చొరవతో పరిష్కరించామన్నారు. పలువురు మైనార్టీ పెద్దలు మాట్లాడుతూ మసీదు నిర్మాణ సమయంలో ఇబ్బందులు తొలిగేలా కృషి చేసిన యాష్కి, కార్పోరేటర్ రాగుల సేవలను మరువలేమన్నారు. మైనార్టీల సమావేశాలకు ఒక కమ్యూనిటీ హాల్, బక్రీద్ వేడుకలకు ఈద్గా నిర్మించేలా చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పోరేటర్, యాష్కి లు వాటి నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మక్సూద్, యూసుఫ్, కలీం, అక్బర్, నాయకులు నేలపాటి రామారావు, అశోక్‌గౌడ్, స్వర్ణమాధవి, మకుటం సదాశివుడు, పి. గణేష్‌రెడ్డి, హీరీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేత

హయత్ నగర్, మేజర్ న్యూస్: బాచుపల్లి డివిజన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ టీం విస్తరించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ చేతుల మీదుగా బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తను నూతన సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ గుప్త , ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లోకేష్ గుప్త, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంభు పాండు గుప్త తదితరులు పాల్గొన్నారు.



## నత్తనడకన సాగుతున్న శ్రీదేవి థియేటర్- అమీన్‌పూర్ రోడ్డు విస్తరణ పనులు : మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



చందానగర్,మేజర్ న్యూస్ : కాంట్రాక్టర్ అలసత్వం,అధికారుల నిర్లక్ష్యంతో శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ 150 అడుగుల రోడ్ నాసిరకంగా నిర్మాణం జరుగుతోందని శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.ఆదివారం ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలిసి శ్రీదేవి థియేటర్ అమీన్‌పూర్ రోడ్డును పరిశీలించారు. అనంతరం బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ పాత రోడ్డు పూర్తిగా తొలగించకుండా, మట్టి తీయకుండా, మొరం వేయకుండా పాత రోడ్డుపైనే నాసిరకం డస్ట్ పోసి రోడ్డును నిర్మిస్తున్నారని ఆరోపించారు.నత్తనడకన సాగుతున్న రోడ్డు పనుల వల్ల రోజూ లక్షలాది మంది ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పాత రోడ్డు తీసి వేయకుండా కొత్త రోడ్డు వేయడం వల్ల రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇళ్లలో గుంతలు ఏర్పడి, ఇంటి యజమానులు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు .రోడ్డు నిర్మాణం ప్రజల సౌకర్యం కోసమా? లేక ప్రజలను ఇబ్బంది పెట్టడానికేనా? అని ఆమె ప్రశ్నించారు.ఈ పరిస్థితిని టీవీ చానెల్స్, పత్రికల విలేకరులు ఒకసారి ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఆమె కోరారు.రోడ్డును అధికారుల పర్యవేక్షణలో, నాణ్యత ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని బొబ్బ నవత రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.డీ సలీం,చందర్ రావు,గౌస్,రామారావు, విజయ్, బాబా, అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీఓస్‌కాలనీలో తిరుప్పావై ప్రవచనముల కార్యక్రమం : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ లో ది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం వారి ఆద్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి అళ్వార్ దివ్య ప్రబంద ప్రాటెక్టు వారి నియామక సౌజన్యంతో శ్రీ మాన్ బి.బి రమణమూర్తి స్వామి వారిచే నిర్వహించిన తిరుప్పావై ప్రవచనముల కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో సంగం సభ్యులు పంపన వెంకటేశ్వర్‌రావు, సోమయాజులు, శ్యాంప్రసాద్, వర్ధిని తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి







హయత్ నగర్, మేజర్ న్యూస్: వడ్డే ఓబన్న 219 వ జయంతిని ఆదివారం హయత్ నగర్ మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల వద్ద బీసీ సంక్షేమ సంఘం ఎత్తిరి భీమ్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓబన్న త్యాగాలను గుర్తుకు చేసుకున్నారు. కార్యక్రమంలో హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్, ఎస్సై వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, పారంద స్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు ఎర్ర రవీందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాపన్ కుమార్, హయత్ నగర్ మండల వడ్డెర సంఘం నాయకులు మోకాస్ మారి, వడ్డెర సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎత్తిరి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరు వెళ్తున్నారా జాగ్రత్త..




హయత్ నగర్, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ వేళ ఊరు వెళ్తున్న వారికి హయత్ నగర్ పోలీసులు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆదివారం హయత్ నగర్ పోలీస్, క్రైమ్ స్టాప్ కలిసి ఆటోకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, మైక్ ద్వారా ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో వివరించారు. దొంగతనాల నివారణకు ఊరికి వెళ్లే సమయంలో వీలైనంతవరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు పెట్టకూడదని, బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవాలని సూచించారు. ఇంటిముందు తలుపులకు సెంటర్లకు వేసి బయటకుళం పెట్టకండని, చెప్పులు ఉంచండి అని, బయటకి లోపల నుండి తాళం వేయాలని అప్రమత్తం చేశారు. ఏదైనా అనుమానం వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు లేదా పోలీస్ స్టేషన్ కు కాల్ చేయాలని సూచించారు.

# కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



హయత్ నగర్, మేజర్ న్యూస్: భూ లక్ష్మీ నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా హయత్ నగర్ సర్కిల్ పట్టణాభివృద్ధి విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ డిప్యూటీ ప్రాజెక్టు అధికారి బలరాం, విశిష్ట అతిథులుగా ఆసరా సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షులు యాదిరెడ్డి, సెక్రటరీ హరినాధ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ కెవి కృష్ణారావు అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేశారు.

# కళాభారతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం శారదానగర్ కాలనీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ ముందు కళాభారతి సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో సీనియర్స్‌లో కె. ప్రనవి, పి. అనిత, కె. దివ్య, జూనియర్స్‌లో ఎస్. జయశ్రీ, సిహెచ్. సాయిమనోజ్ఞ, బి. యమున లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమలత, జి. కళ్యాణి, పి. స్వాతి, వైష్ణవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు. కళాభారతి సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాధరావు, బి ప్రసన్నాంజనేయులు, బిజివి ప్రసాద్, యాదగిరిరావు, ఎస్ అప్పారావు, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి కె.ఎల్.ఎన్. రావు, వైస్ ప్రసిడెంట్ సుధాకర్, ఇందిర, అరుణ, జ్యోతి, దేవాలయ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు యజ్ఞ భగవాన్, సుబ్బారావు, సుహాసిని, అంజనాదేవి, హనుమంతరావు, సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యదర్శి హరిప్రసాదరావు, లక్ష్మీవీరన్న, ఇతర సభ్యులు పాల్గొన్నారు. కళాభారతి సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా 2003 నుండి శారదానగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ కన్వీనర్ కొప్పోలు జగన్నాధరావు తెలిపారు.

# రసరంజని కామేశ్వర రావు మృతి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : రస రంజని నాటక సంస్థ తో తన జీవితాన్ని వేసుకుని రసరంజని కామేశ్వర రావుగా గుర్తింపు తెచ్చుకున్న ముట్నూరి కామేశ్వర రావు ఆదివారం మధ్యాహ్నం పద్మా రావు నగర్ లోని నివాస గృహంలో మృతి చెందారు. ఆయన వయస్సు 78 ఏళ్ళు భార్య , కుమార్తె, ఇద్దరు కుమారులు ముగ్గురు అమెరికాలో స్థిర పడ్డారు గత కొన్ని ఏళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్నారు. ప్రముఖ నాటక సంస్థ రసరంజనికి వివిధ హోదాలలో పని చేసి ప్రస్తుతం ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. నాటక కళ పట్ల ఆసక్తి తో కెనరా బ్యాంక్ లో పని చేసిన కాలం నుంచి సహోద్యోగులతో నాటకాలు వేశారు. పదవీ విరమణ అనంతరం పూర్తి సమయం నాటక రంగానికి అంకితం అయ్యారు. రసరంజని సంస్థ అధ్యక్షులు డాక్టర్ కెవి రమణ చారి కార్యదర్శి నాటరాజ్, మోహన్ సేనాపతి, అరుణ్ కుమార్ తో ఇతర కార్యవర్గ సభ్యులు కామేశ్వర రావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ..రసరంజని క్రియాశీలక కార్యకర్త ను కోల్పోయిందన్నారు. ప్రముఖ నాటక రచయిత డాక్టర్ విజయ భాస్కర్ పలువురు నటులు ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ తమ సంతాపం తెలిపారు సాంస్కృతిక సంస్థలు నిర్వాహకులు వంశీ రామరాజు, రసమయి డాక్టర్ రాము, కిన్నెర రఘురాం, గాన సభ అధ్యక్షుడు కళాజనార్ధన మూర్తి తదితరులు సంతాపం ప్రకటించారు.

# గచ్చిబౌలిలో చైనా మాంజా చుట్టుకుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చైనా మాంజా తో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణాలు పోతున్నాయని తెలిసినా వాటి అమ్మకాలు, వినియోగం ఆగడం లేదు. ఏకంగా హైకోర్టు చెప్పినా ఆగని చైనా మాంజా విక్రయాలు ఆగకపోవడంతో ప్రాణాపాయంలో చిక్కుకుంటున్నారు. చైనా మాంజా అమ్మకాలను హైకోర్టు నిషేధించిన నగరంలో విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఆదివారం చైనా మాంజా చుట్టుకుని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కు తీవ్ర గాయాలైన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చైతన్య (27) బొటానికల్ గార్డెన్ ఫ్లైఓవర్ మీదుగా హఫీజ్‌పేట్ వైపు తన బైకుపై వెళు తుండగా.. ఒక్కసారిగా చైనా మాంజా అతనికి తగలడంతో.. చైతన్యకు భుజం నుంచి ఛాతి వరకు తీవ్ర గాయాలయ్యాయి. మాంజా చైతన్య ఛాతి కి తగలడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. అదే గొంతుకు తగిలి ఉంటే ప్రాణాలు పోయేవని వైద్యులు తెలిపారు. గాయపడిన చైతన్య స్థానిక యశోద



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రస్తుతానికి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, మెరుగైన చికిత్స అందించేలా వైద్యులకు సూచించినట్లు పోలీసులు తెలిపారు.

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

### కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃకృష్ణ గోపాల్ సేవా సమితి కార్యక్రమాలలో భాగంగా ఆదివారం అనాధ పిల్లలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అద్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ తమ సేవా సమితి నిత్య సేవా కార్యక్రమాలలో భాగంగానే అనాధ పిల్లలకు అల్పాహారం పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈసి సభ్యులు సిద్దార్ద్ పాల్చం, సునీల్ దారాడే, సురేష్ దావ్లే, సంజయ్ ధన్నావత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు వెలకట్టలేనివి–జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు వెలకట్టలేనివని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని అన్నారు. స్వతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న 219వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డె ఓబన్న చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని,అధికారులు,ఉద్యోగులు,ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు బ్రిటీష్‌లకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచితమైన పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళిని అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి జి. ఆశన్న, సహాయ సంక్షేమ అధికారులు,సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పైన, నీతి మాలిన ప్రకటనలు చేస్తే సహించేది లేదు

### ఖబర్దార్ అని హెచ్చరించిన ఎం బి కృష్ణ యాదవ్

### హైదరాబాద్ జిల్లా టీజీవో అధికారుల సంఘం హెచ్చరిక



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇటీవల, ప్రింట్ మీడియా అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో అధికారుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కథనాలు రాయడం చాలా శోచనీయమని హైదరాబాద్ టీజీఓ అధ్యక్షుడు ఎంబి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎంఏ అబ్దుల్ ఖాదర్ లు అన్నారు. సమాజంలో అత్యున్నత పదవిలో అత్యున్నత ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై అవాంఛనీయ ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇలాంటి సంఘటన లు సమాజానికి ఉన్నత స్థాయి ఉద్యోగస్థులకు వారి మనోభావాలకు తీవ్ర యిబ్బందులు కలుగుతాయన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న మీడియా ప్రతినిధులు ఇలాంటి విషయంలో పత్రికలలో, రాసేటప్పుడు చాలా ఆలోచించి, రాయాలని, భవిష్యత్తులో చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులనే టార్గెట్ చేసే విధంగా చేసి కథనాలు రాస్తే ఇక ముందు సహించేది లేదని, ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆశన్న, వి. శ్రీరామ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎఎమ్మార్ వన్ రూఫ్ గ్రోసరీ మార్ట్ యజమాని అత్తులూరి మల్లికార్జునరావు

### కార్యక్రమంలో పాల్గొన్న కార్పోరేటర్లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎఎమ్మార్ వన్ రూఫ్ గ్రోసరీ మార్ట్ సంస్థ యజమాని అత్తులూరి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురం కాంప్లెక్స్ లోని గాంధీ విగ్రహం వద్ద జిహెచ్ఎమ్‌సి పారిశుద్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన సుమారు 250 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అత్తులూరి మల్లికార్జునరావు మాట్లాడుతూ సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. సమాజ హితం కోసం ఎఎమ్మార్ వన్ రూఫ్ గ్రోసరీ మార్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, సచివాలయనగర్ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు పింగళి సాంబశివరావు, సచివాలయనగర్ హౌజింగ్ బోర్డు అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ అద్యక్షులు కూర్మారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వేణుమాధవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నందకిషోర్, వాసవి క్లబ్ గవర్నర్ పరమేశ్వర్, మెగా లెజెండ్స్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, విట్టా ధూరయ్య, సాయి మోహన్, తడకమళ్ల విజయ్‌కుమార్, చంద్రమౌళిగుప్తా, కాలనీల వాసులు పాల్గొన్నారు.



# వారాహి కేఫ్ ఆలోచన అద్భుతం

- యువత మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి
- పోటీ తత్వాన్ని తట్టుకోని నిలబడాలి
- వ్యాపార రంగంలో రాణించాలి
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, మేజర్ న్యూస్: నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి కేఫ్ ఆలోచన అద్భుతం అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహాదేవపురం కైలాస్ హిల్స్ లో చెన్నమనేని స్రవంతి రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి కేఫ్ ను ఆదివారం బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన వారాహి కేఫ్ లోని అన్ని విభాగాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఫుడ్ కు సంబంధించిన పలు డిష్ లను టెస్ట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో పోటీ ప్రపంచంలో భాగంగా ప్రైవేట్ రంగంలో కూడా వినూత్న మార్పులు వచ్చాయని ఆ మార్పులకు అనుగుణంగా వ్యాపారాలను కొనసాగిస్తే వ్యాపారంలో రాణించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పారాహి కేఫ్ యజమాని చెన్నమనేని స్రవంతి రావును కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మనోహర్ రెడ్డి, అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్, బిజెపి నాయకులు



సంగప్ప, రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్త సభ్యులు సురభి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వనస్థలిపురంలోనే ఉండాలి

### ఈ విషయంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి కృషి హర్షణీయం

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలో ఉన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వనస్థలిపురం నుంచి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకునేలా తీవ్ర కృషి చేసిన ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కృషి అభినందనీయమని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. వనస్థలిపురం చుట్టు ఉన్న సుమారు వంద కాలనీల వాసులకు అనుకూలంగా వనస్థలిపురంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి భవన యజమానితో మాట్లాడి అద్దె లేకుండా ఇక్కడే కొనసాగేలా తీవ్ర కృషి చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి కృషికి కాలనీల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని జగన్నాదం పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: అనారోగ్య సమస్య లతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పలువురికి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. ఇందులో భాగంగా ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 20 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ రూ.6,29 ,500 విలువచేసే సీఎంఆర్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చైనీస్ మాంజా అంతు చూస్తున్న నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్

### పతంగులు ఏగురవేయండి....కానీ మనుషుల,పక్షుల ప్రాణాల జీవితాలతో చెలగాటం వద్దు....

### శభాష్....!నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్‌కు నిరాజనాలు పలుకుతున్న జంతు ప్రేమికులు.....

### నగరం అంతటా చైనా మాంజాపైనే తీవ్ర చర్చా.....




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గతంలో ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలపై నిషేధం విధించినప్పటికి,వాటి అమలుకుమాత్రం తూతూ మంత్రంగా నిర్వహించేది. పండుగకు కొన్ని రోజుల ముందు కొందరిని అరెస్టుచేసి,వారివద్దనుంచి కొద్దిమేరకు చైనా మాంజాను స్వాధీనం చేసుకుని నగర పోలీసులు దులుపుకునేడివారు. నేడు ఆలాంటి పరిస్థితి లేదు. ఏందుకంటారా.... హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్నది ఏవరోకాదు.... ఆయనే దిశ నిందితుల ఏన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా దేశమంతటా ప్రశంసలు అందుకున్న వి.సి. సజ్జనర్. తప్పు చేసినవారు ఏంతటివారైనా,వారి అంతుచూసేవరకు వదిలిపెట్టరు. అదే ఆయన స్టయిల్. జంట నగరంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విచ్చలవిడిగా నిషేధిత చైనా మాంజా అమ్మకాలు జోరందుకుంటున్న నేపథ్యంలో,గత ఏడాది డిసెంబర్ నెలలోనే,పలువురు జంతుప్రేమికులు,ఇతర స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు నేరుగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌నుకల్సి,ప్రతి ఏటా చైనా మాంజావల్ల కలుగుతున్న ఘోరాలు,ప్రమాదాలు,మరణాల గురించి వివరించారు. ఇంకేముంది....హుటాహుటీగా నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఉన్నతాధికారులకు,కిందిస్థాయి అధికారులందరికి ఏట్టి పరిస్థితుల్లోను ఏంతటివారైనా నిషేధిత చైనా మాంజాను అమ్మిన,నిల్వ ఉంచిన,వాటిని ఏగురవేసినవారందరి భరతం పట్టాలంటూ హుంకుం జారీచేశారు. ఇంకేముంది.... అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే నగర పోలీసు అధికార యంత్రాంగం అంతా నిషేధిత మాంజాపై పూర్తి నిఘాను ఉంచి,నగర పోలీస్ కమీషనరేట్ చరిత్రలోనే ఏకంగా కోటిన్నర విలువగల చైనా మాంజాను స్వాధీనం చేసుకోవడమేగాక, సుమారు 105 కేసులు నమోదుచేసి,సుమారు 50 మందిని అరెస్టు చేసి సరికొత్త రికార్డును నగర పోలీసులు సృష్టించారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ చైనా మాంజాపై తీసుకున్న సంచలనాత్మక నిర్ణయంవల్లనే ఇది సాధ్యం కావడమేగాక,చాలా మేరకు పక్షుల ప్రాణాలను కాపాడినట్లు అయింది. అంతేగాక రోడ్లగుండా ప్రయాణించే పాదచారులు,ద్విచక్రవాహనాదారులు గాయాలు గురిఅయ్యే సంఖ్యకూడా చాలా మేరకు తగ్గిపోయింది. పక్కా ..... హైదరాబాదీ భాషలో చైనా మాంజాను వినియోగించేవారిని హెచ్చరించిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్..... “మియా.... పతంగ్ ఉడావో.... అగ్‌లే వాలోంకా గర్దన్ మత్ కాటో”....(మిత్రమా.... పతంగులు ఏగురవేసుకోండి.... కానీ ఇతరుల గొంతులను కోయకండి) ఇది ఏదో సినిమాలో చెప్పే డైలాగ్ కాను సుమా.... అక్షరాల సంక్రాంతి పండుగ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ విసిరిన బ్రహ్మాస్త్రం.... పండుగ పూట ఆకాశంలో పతంగులు ఏగరాలి కానీ.... రోడ్డుగుండా వెళ్ళేవారి ప్రాణాలు గాలిలో కల్సిపోకూడదంటూ సరికొత్త నిర్వచనం ఇస్తూ నగర ప్రజలకు తగిన అవగాహన కల్పించి,చైతన్యం కల్పిస్తున్నారు. ఖాకీ చొక్కా కాఠిన్యాన్ని పక్కనపెట్టి....పక్కా హైదరాబాదీ “భాయ్”గా నగర పోలీస్ కమీషనర్ అవతారం ఏత్తి.... “అబ్ షెహర్ మే చైనా మాంజాసే పతంగ్ ఉడానేకే లీయే కోషిష్ క రీంగే– సీదా అందర్ జాయింగే”(ఇకనుంచి నగరంలో ఏవరైనా పతంగులు ఏగిరేసేందుకు చైనా మాంజాను వాడితే నేరుగా జైలుకే ) పంపిస్తామంటూ గట్టీగా తన శైలీలో హెచ్చరించారు. ఇటీవల “సే నో టు చైనీస్ మాంజా” అనే హ్యాష్ ట్యాగ్‌తో నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఇటీవల చేసిన పలు ట్వీట్లు సామాజీక మాధ్యమాల్లో “వీపరీతంగా ఆదరణ” లభిస్తుంది. సాధార ణంగా పోలీసుల హెచ్చరికలంటే విజ్ఞప్తులు,చట్టపరమైన సెక్షన్ల ప్రస్తావనలే ఉండేవి. కాని నేటి నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌మాత్రం అందుకు భిన్నంగా తన గంభీరత్వాన్ని పక్కనబెట్టి... హైదరాబాద్ ఆత్మ అయిన స్థానిక “దక్కన్ ఉర్దూ” ,తెలంగాణ యాసలోనే తగిన గట్టీ సమాధానం ఇచ్చారు. “చైనా మా సామాన్.... ఛలే తో చాంద్ తక్,వర్నా షామ్ తక్ (చైనా సరుకు ఉంటే చందమామా దాకా.... లేదంటే సాయంత్రందాకా)” అనే సామెతను అక్షరాల ప్రస్తావిస్తూనే.... “చైనీస్ మాంజా మాత్రం పక్కా డేంజర్” అని ఛమత్కరించారు. “ఆపన్ హైదరాబాద్ మే ఐసా నై కర్తే మియా ” (మన హైదరాబాద్‌లో మనం ఇలాంటి పనులు చేయం మిత్రమా)... చైనీస్ మాజా ఫుల్ డేంజర్ అంటూ లోకల్ టచ్‌తో యువతకు క్లాస్ పీకారు. దీంతో ఈ వ్యాఖ్యలు యువతలోకూడా తీవ్ర ఆలోచనలో పడేసింది. గాలిపటాలు ఏగురవేయడాన్ని తాము ఏమాత్రం తప్పుపట్టడంలేదంటూ.... “పతంగ్ ఉడావ్ – ఖుషీ మనావ్.... లేకిన్ చైనీస్ మాంజా యూజ్ మత్ కరో”అంటటూ ప్రత్యేకంగా నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. అంతేగాక, బైక్ మీద వెళ్ళేవారికి చైనా మాంజా మెడకు చుట్టుకుంటే వారి పరిస్థితి ఏలా ఉంటుందో ఒక్కసారి మీరే ఊహించుకుని ఆలోచించండి. ఇది కేవలం పతంగుల వ్యవహారంకాదు మియా.... ఇది చావు బ్రతుకుల సీన్ (జిందగీ ఔర్ మౌత్ కా సీన్ హై) అంటూ.... “సే నో టు చైనీస్ మాంజా” హ్యాష్‌ట్యాగ్‌ను జోడిస్తూ ట్విట్టర్(ఎక్స్) వేదికగా నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ ప్రత్యేకంగా జారీచేసిన హెచ్చరికలు నగరవాసులందరిని ఎంతో ఆలోచింపజేస్తున్నాయి. కేవలం దక్కన్ ఉర్దూ భాషలోనే కాదు సుమా.... అచ్చమైన తెలంగాణ యాసలోను వి.సి.సజ్జనర్ ట్వీట్ల వర్షం కురిపించారు. “చైనీస్ మాంజా సావ డేంజర్... పానాలతోని చెలగాటంవద్దు.... దాని జోలికి అస్సలు పోవద్దు” అంటూ ఘాటుగా హెచ్చరించారు. అంతేగాదు “ చైనా మాంజా దాచుకున్నా.... అమ్మినా... వాడినా.... చట్టం ఊరుకోదు....లోపలేస్తది....” అంటూ తనదైన మాస్ శైలీలో చట్టం పనితీరును గుర్తు చేశారు నగర పోలీస్ కమీషనర్. ఏక్కడైనా నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తే వెంటనే ఫోన్ 9490616555 అనే నెంబర్‌కు వాట్సాప్‌ద్వారా లొకేషన్,ఫోటోను పంపాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ కోరారు. “మిల్కేక హైదరాబాద్ కో సేఫ్ బనాతే యారో” అంటూ సజ్జనర్ ఇచ్చిన పిలుపుకు నెటిజన్లనుంచి విశేష స్పందన లభిస్తోంది. ఆయన ట్వీట్లను రీ–ట్వీట్ చేస్తూ సే నో టూ చైనీస్ మాంజా ఉధ్యమంలో పలువురు నెటిజన్లు భాగస్వాములవుతున్నారు. ఇది అక్షరాల నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పోలీస్.... నేటిజన్ల మార్క్.....శభాష్.....! నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్‌గారు.... నిషేధిత చైనా మాంజాపై తీసుకుంటున్న సంచలనాత్మకమైన నిర్ణయాలు నగరవాసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.....

# బిఆర్ఎస్ నాయకులు అల్లాఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా,బొబ్బ నవత రెడ్డి



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్‌లోని ప్రేమ్‌నగర్ బీ బ్లాక్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లాఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్,చందానగర్ డివిజన్ ల మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, బొబ్బ నవత రెడ్డిలుగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిద్దెల మల్లారెడ్డి, రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పార్నంది శ్రీకాంత్, షాంలెట్ శ్రీనివాస్, దారుగుపల్లి నరేష్, పెద్దగోని రమేష్ గౌడ్, చారి, లావణ్య, కమల, సరిత, సల్మాన్, శిరీన్ బేగం, దశరథ్, షబ్బీర్, మహబూబ్, కాలనీ వాసులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థుల దిక్సూచి డీఎస్ఎఫ్

## రామోజీ ఫిల్మ్ సిటీలో డీఎస్ఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన సినీ ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థుల హక్కులు, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ (డీఎస్ఎఫ్) రాష్ట్ర కమిటీ ముద్రించిన 2026 క్యాలెండర్‌ను ప్రముఖ సినీ ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్‌లు ఆదివారం రామోజీ ఫిల్మ్ సిటీలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌లక్ష్మణ్‌లు మాట్లాడుతూ, డిప్లొమా, ఇంజనీరింగ్ విద్యార్థులకు డీఎస్ఎఫ్ ఒక దిక్సూచిలా మారిందని అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించి, కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. డీఎస్ఎఫ్ స్థాపన నాటి నుంచి పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పోరాటాలు, సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొంటూ రాష్ట్ర కమిటీ నాయకులను సన్మానించారు. అలాగే విద్యార్థులు, యువత డ్రగ్స్, మద్యం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం జేఎన్‌టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ, డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి పోరాడిన పాలిటెక్నిక్ విద్యార్థుల సంక్షేమం కోసం తెలంగాణ ఏర్పడిన తర్వాత డీఎస్ఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, హక్కుల పరిరక్షణే డీఎస్ఎఫ్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డీఎస్ఎఫ్ సాధించిన ముఖ్య విజయాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. 2020లో ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన వేలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు జీవనావకాశం కల్పిస్తూ 'అవార్డ్ ఆఫ్ డిప్లొమా' సాధించడంలో డీఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు, యూనివర్సిటీల్లో పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్ సీట్ల పెంపు, ఇన్‌స్టంట్ పరీక్ష విధానం, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, రాష్ట్రస్థాయి క్రీడల నిర్వహణ వంటి అంశాల్లో డీఎస్ఎఫ్ పోరాటాల ద్వారా విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వివేక్ పటేల్, ప్రధాన కార్యదర్శి గడ్డం సతీష్ గౌడ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చింతల అఖిల సోను, ప్రధాన కార్యదర్శి మౌనిక యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లపు మారుతీ, ఉత్తర తెలంగాణ అధ్యక్షులు బత్తుల సాయి రాజు, ధర్మ తేజ, ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ మాసం శ్యామ్, జేఎన్‌టీయూహెచ్ ఇంచార్జ్ మహేష్ యాదవ్, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ రేవంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ మీడియా కమిటీ చైర్మన్‌గా లక్ష్మణ్ గుప్తా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ టీం విస్తరణ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాచుపల్లి డివిజన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ టీంను విస్తరించారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ చేతుల మీదుగా, బాచుపల్లి డివిజన్ అధ్యక్షులు గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన నాయకులకు అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ యూత్ మీడియా కమిటీ చైర్మన్‌గా లక్ష్మణ్ గుప్తా ని నియమించినట్లు ప్రకటించారు. అలాగే బాచుపల్లి మీడియా కమిటీ చైర్మన్‌గా కిరణ్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా సంధ్య, జాయింట్ సెక్రటరీగా సుష్మ, ఆర్గనైజేషన్ సెక్రటరీగా స్వాతి, కల్చరల్ కమిటీ చైర్మన్‌గా కృష్ణవేణి నియమించారు. అదేవిధంగా ప్రగతి నగర్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులుగా అజయ్ కుమార్ ని నియమించినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ, వైశ్య సమాజ ఐక్యత, అభివృద్ధే లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఫెడరేషన్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ సేవలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో సంక్రాంతి పండుగ : డా. సత్యం శ్రీరంగం

## ప్రకాశం నగర్, భరత్ నగర్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రకాశం నగర్ డివిజన్‌లోని శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో విశాల్ సుధాం ఆధ్వర్యంలో, భరత్ నగర్‌లో పోచమ్మ టెంపుల్ దగ్గర ఇష్ట కామేశ్వరి కోలాటం గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీల కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ , పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ముగ్గుల పోటీలలో మహిళా సోదరీమణులు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించగా, ముఖ్య అతిథులు మహిళల వేసిన ముగ్గులను తిలకించి అభినందించారు. అనంతరం పోటీలో విజేతలకు ప్రత్యేక బహుమతులు మరియు పాల్గొన్నవారికి గుర్తుగా చిన్న బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో సంక్రాంతి పండుగ ముఖ్యమని, ముగ్గుల పోటీల ద్వారా మహిళలలో సృజనాత్మకత వెలికితీరుతుందని, ప్రతి ఒక్కరు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించగలరని పేర్కొన్నారు. పతంగులు ఎగరవేసే చిన్నారులు జాగ్రత్తలు పాటించాలి, తల్లితండ్రులు అవగాహన కల్పించాలని, పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని అభిప్రాయపడ్డారు.
అదేవిధంగా కాంగ్రెస్ యువ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ గణేశ్ ఆలయం దగ్గర ఘనంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించబడింది. డా. సత్యం శ్రీరంగం పతంగులను ప్రత్యక్షంగా పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమాల్లో టీపీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు టోచర్, నరసింగరావు, బేగంపేట్ రమేష్, వరహాల్ స్వామి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాధా, జోజమ్మ, జాన్ దేవదానం, సుర్జీత్ గౌడ్, నరసింహ యాదవ్, సప్పిడి భాస్కర్, ఇష్ట కామేశ్వరి కోలాటం గ్రూప్ అధ్యక్షురాలు కర్నాటి శివలక్ష్మి, వ్యవస్థాపకులు అరుణ, ఉపద్రష్ట సాయి అలేఖ్య, ఆర్గనైజర్ వరుదు సుజాత, చున్ను పాషా, భరత్, అశోక్ ముదిరాజ్, వెంకటేష్, భరత్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, బాల్, అరుణ్ గౌడ్, భరత్ వంశీ, చిటుకోరు కృష్ణ, పెద్ద ఎత్తున మహిళా సోదరీమణులు మరియు స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులు అందించిన ప్రేమ కుమార్ ప్రీతం రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్ , భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రీతం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. మహిళల కళాత్మక ప్రతిభను వెలికి తీసే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాళ్లు సులోచన, స్వర్ణ, భాగ్య, భవాని గార్లు, యువ మోర్చా నాయకులు హుస్సేన్, ప్రేమ్, మహేందర్, కుమార్, జనసేన నాయకులు కొల్ల శంకర్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంక్రాంతి సంబరాల్లో భాగంగా చిన్నారులకు ఉచిత గాలిపటాల పంపిణీ

## శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కార్యక్రమంలో పాల్గొన్న గంధం రాజు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ సంబరాల సందర్భంగా రమ్య గ్రౌండ్‌లో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం రాజు సౌజన్యంతో ఈ కార్యక్రమంలో చిన్నారులకు ఉచితంగా గాలిపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముందు తమ వంతు సహాయ సహకారాలు అందించిన గంధం రాజు ని శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంధం రాజు మాట్లాడుతూ, పిల్లల ముఖాల్లో కనిపించిన ఆనందమే ఈ కార్యక్రమానికి నిజమైన ఫలితమని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రజలకు తెలియజేస్తూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్న శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భవిష్యత్తులో కూడా




ఇలాంటి మంచి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కట్టా నరసింగరావు, ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహారెడ్డి, జాయింట్ సెక్రటరీ వాసిరెడ్డి లక్ష్మి నారాయణ, షేక్ సత్తార్, కొల్లా శంకర్, పెండేల వెంకట కోటేశ్వరరావు, తమ్మినేని ప్రవీణ్ కుమార్, మోటేపల్లి శివకుమార్, నారాయణరావు, గోనెల దొరబాబు, రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక




హయత్ నగర్, మేజర్ న్యూస్: భూ లక్ష్మీ నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా హయత్ నగర్ సర్కిల్ పట్టణాభివృద్ధి విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ డిప్యూటీ ప్రాజెక్టు అధికారి బలరాం, విశిష్ట అతిథులుగా ఆసరా సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షులు యాదిరెడ్డి, సెక్రటరీ హరినాథ బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ కెవి కృష్ణారావు అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేశారు.